# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :02 సంచిక : 104 పేజీలు :08 ఎడిటర్ వి శ్రీనివాసరావు బుధవారం 02 జులై 2025




## సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నాం

తూర్పుగోదావరి జిల్లా మలకపల్లిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం

ప్రతినెలా ఒకటో తేదీన గ్రామాల్లో పండగ వాతావరణానికి పింఛన్లే కారణమన్న ముఖ్యమంత్రి

గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదని విమర్శ

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ

ప్రజావేదికలో డప్పు వాయించి అందరినీ ఉత్సాహపరిచిన చంద్రబాబు

2

## జగన్‌కు హైకోర్టులో తాత్కాలిక ఊరట

-రెండు వారాల పాటు తదుపరి చర్యలు నిలిపివేస్తూ హైకోర్టు స్టే

-కేసును కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసిన జగన్

-సాక్ష్యాలు సమర్పించేందుకు సమయం కోరిన అడ్వకేట్ జనరల్

-జగన్‌పై అరెస్ట్ వంటి చర్యలు వద్దన్న ఉన్నత న్యాయస్థానం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. పల్నాడు జిల్లాలో సింగయ్య అనే వృద్ధుడి మృతికి సంబంధించిన కేసులో ఆయనపై తదుపరి చర్యలు తీసుకోకుండా రెండు వారాల పాటు స్టే విధిస్తూ న్యాయస్థానం మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.




2

ఈ కేసుకు సంబంధించి తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## తెలంగాణ జలాల విషయంలో వెనక్కి తగ్గేది లేదు:

-ప్రజాభవన్‌లో 'గోదావరి-బనకచర్ల'పై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్

- తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి రేవంత్

-గత పదేళ్లలో కేసీఆర్, హరీశ్ రావులే రాష్ట్రానికి నష్టం చేశారని ఆరోపణ

-2015 నాటి ఒప్పందమే తెలంగాణకు మరణశాసనంగా మారిందని తీవ్ర విమర్శ

-రాష్ట్ర నీటి హక్కుల కోసం రాజకీయంగా, న్యాయపరంగా పోరాడతామని వెల్లడి

-ఏపీ ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటుంటే తెలంగాణ ప్రాజెక్టులు పట్టించుకోలేదని వ్యాఖ్య



2



## జగన్, వైసీపీ డ్రామాలను యువత గమనించాలి:

సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి

2

## వల్లభనేని వంశీకి భారీ ఊరట..

-వంశీకి నకిలీ పట్టాల కేసులో బెయిల్

-మొత్తం 10 కేసుల్లోనూ బెయిల్ రావడంతో విడుదలయ్యే అవకాశం

-షరతులతో బెయిల్ ఇచ్చిన నూజివీడు కోర్టు

వంశీ బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం పిటిషన్ప్రభుత్వ పిటిషన్‌పై రేపు విచారణ జరపనున్న సర్వోన్నత న్యాయస్థానంవైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఒకేరోజు ఊరట, ఉత్కంఠ ఎదురయ్యాయి. తనపై నమోదైన అన్ని కేసుల్లోనూ బెయిల్ లభించడంతో ఆయన విడుదలకు మార్గం సుగమమైందని భావిస్తున్న తరుణంలోనే, ఆయన బెయిల్‌ను రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం తీవ్ర ఉత్కంఠకు దారితీసింది.



2

## పార్టీకి కార్యకర్తలే నిజమైన బలం

అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు

కొత్త అధ్యక్షుడి ఎన్నిక విషయంలో పార్టీ అంతర్గత అంశాలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. బీజేపీలో పదవులు ముఖ్యం కాదని ఆయన అన్నారు. "రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరున్నా ఫర్వాలేదు. మన పార్టీకి కార్యకర్తలే నిజమైన నాయకులు, వాళ్లే మన బలం. నాయకత్వంలో ఎవరున్నా అందరూ ఐక్యంగా పనిచేయాలి" అని స్పష్టం చేశారు.రామచందర్‌రావు నాయకత్వంలో నేతలంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అందరూ సమష్టిగా పని చేసి రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు



2


## ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు బీవీ పట్టాభిరామ్ కన్నుమూత

హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచిన పట్టాభిరామ్

ప్రముఖ ఇంద్రజాలికుడిగా, సైకాలజిస్టుగా గుర్తింపు

వ్యక్తిత్వ వికాస ప్రసంగాలతో తెలుగువారికి సుపరిచితులు

2





2

## సీఎం చంద్రబాబు పింఛన్ల పంపిణీలో చరిత్ర సృష్టించారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కొనసాగుతోంది. జిల్లాలోని మన్సూర్ నగర్‌లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మంత్రి నారాయణ ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వికలాంగులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి నెలా 1వ తేదీ పెద్ద పండుగలా పింఛన్ల పంపిణీ సాగుతుందని తెలిపారు.

# ఇంకెంతకాలం ప్రజలను మోసం చేస్తారు

## -కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెలరేగిన మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

గుంతకల్లు ప్రతినిధి -పల్లె రామాంజనేయులు జూలై 2 (శుభోదయం న్యూస్): ఇంకెంతకాలం ప్రజలను మోసం చేస్తారు బూటకపు వాగ్దానాలతో గద్దెనెక్కారు మీరు గద్దె దిగే కాలం తొందరలోనే ఉంది అంటూ కూటమి ప్రభుత్వతీరుపై మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి నిప్పులు చెరిగారు మంగళవారం గుంతకల్లు నియోజకవర్గం వైఎస్ఆర్ సిపి పార్టీ విస్తృతస్థాయి సమావేశం స్థానిక పిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగింది ఈ సమావేశానికి వైయస్సార్సీపి రాష్ట్ర నాయకులు సతీష్ రెడ్డి వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి అనంతపురం పార్లమెంటు పరిశీలకులు సురేష్ కుమార్ రెడ్డి వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పిన కుటుంబం ఇంతవరకు ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయకుండా ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు వైయస్సార్సీపి పోరాట ఫలితంగా ఇచ్చిన వాగ్దానాల్లో తల్లికి వందనం



పథకాన్ని హడావుడిగా అమలు చేశారు అయితే కొన్ని లక్షల మందికి తల్లికి వందన పథకం నగదు పడలేదు తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమ్మ ఒడి పథకాన్ని ప్రతి ఒక్కరికి అమలు అయ్యేలా చేశారన్నారు జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలతో రాష్ట్రం ఎంతో ముందుకు పోయిందన్నారు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ద్వారా కూడా ఎంతోమంది విద్యార్థుల లబ్ధి పొందాలని మహిళలు



రైతులు ఒకరు ఏమిటి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఒక్కరూ ఆనందాలతో జీవించారన్నారు అయితే కుటుంబ ప్రభుత్వం సంవత్సర పాలనలో ప్రజల జీవితాలతో చెలగాటమాడి ఏ ఒక్కరికి న్యాయం జరగకపోగా ప్రజలందరూ తీవ్ర నిరాశలు గురయ్యారని ఆరోపించారు ప్రభుత్వ తీరుపై ప్రజలు ఆగ్రహం గా ఉన్నారన్నారు రాబోయే సంస్థ గత ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ సత్తా చాటుతుందన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ సోంపాల్యం నాగభూషణం ఆధ్వర్యంలో....

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు





తనకల్లు, మండల్ రిపోర్టర్ – రవీంద్ర (శుభోదయం న్యూస్): జాతీయ వైద్యుల దినోత్సవ కార్యక్రమాన్ని హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక 30 పడకల ఆసుపత్రిలో నిర్వహించారు.

తనకల్లు 30 పడకల హాస్పిటల్ నందు జాతీయ వైద్యుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు కేక్ కట్ చేసి డాక్టర్స్ అందరికి శాలువలతో ఘనంగా సన్మానించారు ప్రపంచవ్యాప్తంగా జాతీయ వైద్యుల దినోత్సవ కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోషమని డాక్టర్ల దేవుళ్ళు వారి సేవలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం మరియు సూపరెడెంట్ డాక్టర్ విజయకుమార్ ,భాస్కర్ నాయక్ ,రమేష్ బాబు సులోచన, షాదియా, కోక్కంటి డాక్టర్ ధర్మరాజు ,అగ్రికల్చర్ ఏవో భారతి మరియు ఆర్ఎంపీ డాక్టర్లు భాస్కర్ విశ్వనాథ్ కృష్ణమూర్తి ఖాదర్ వలీ కుల్లయప్ప అబ్దుల్ సిస్టర్స్ ఆశా వర్కర్స్ శానిటైజర్స్ వర్కర్స్ 108 వర్కర్స్ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కనేకల్ లో డిగ్రీ కళాశాలను, ఎస్సీ, హాస్టల్ ను ఏర్పాటు చేయాలి

### జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్

కనేకల్లు, మండల విలేకరి – మాల్యం కిరణ్ కుమార్ జూలై 2 (శుభోదయం న్యూస్): కనేకల్లో ఎస్సీ హాస్టల్లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పిడిఎస్యు నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ డిమాండ్ చేశారు మంగళవారం

ఎమ్మార్వో ఆఫీస్ నందు పిడిఎస్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్, పిడిఎస్యు ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా కనేకల్ నందు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పి డి ఎస్ యు విద్యార్థి సంఘం పోరాటాలు చేస్తా ఉంది ప్రభుత్వాలు మారినా డిగ్రీ కళాశాల మాత్రం ఏర్పాటు చేయకపోవడం విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అర్థం చేసుకోవాలి కనేకల్లు మండల వ్యాప్తంగా 1000 కి మందికి పైగా విద్యార్థులు ప్రతి సంవత్సరం డిగ్రీ చదవాలంటే 30 కిలోమీటర్ల అవతలికి వెళ్లాల్సిన పరిస్థితి అనేకమంది విద్యార్థిని విద్యార్థులు పై చదువులు చదవలేక అర్ధాంతరంగా మానేసి పనులకు వెళ్తున్నారు, దీనిపై గతంలో ఎమ్మెల్యేలకి వినతి పత్రాలు ఇచ్చిన లాభం లేకుండా పోయింది వేలాది మంది విద్యార్థులు చదువుకు దూరమైనారు ఈ దుస్థితిని అర్థం చేసుకొని కనేకల్లు



మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పిడిఎస్ డిమాండ్ చేస్తా ఉంది అలాగే కనేకల్లు మండల హెడ్ గా ఉండడం వల్ల దూర ప్రాంతం నుంచి ఎస్సీ విద్యార్థులు విద్యాసంస్థలలో చేరిన ఉండడానికి హాస్టల్ సదుపాయం లేక మధ్యలో చదువును మానేస్తున్నారు ఈ పరిస్థితిపై కూడా ఆరా తీసి ఎస్సీ హాస్టల్ ని వెంటనే ప్రారంభించాలి అలాగే కనేకల్ జూనియర్ కళాశాలలో కాంపౌండ్ వాల్ లేక




విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడతా ఉన్నారు దీనిపై ఆరా తీసి వెంటనే జూనియర్ కళాశాల కాంపౌండ్ వాల్ నిర్మించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకపోతే కనేకల్లు ప్రాంతంలో విద్యార్థుల్ని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బండారు శంకర్, కనేకల్ మండల అధ్యక్షుడు మహేంద్ర జిల్లా నాయకులు తేజ మరియు కనేకల్ కమిటీ సభ్యులు అధ్యక్షులు బాబా పకృద్దీన్ కార్యదర్శి మహీంద్రా, శర్మస్, వన్నూరు స్వామి, ఏకాంత్, సురేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం మొదటి వార్షికోత్సవ వేడుకలు

తనకల్లు, మండల రిపోర్టర్ – రవీంద్ర (శుభోదయం న్యూస్): రాష్ట్ర అధ్యక్షులు బంగారు క్రిష్ణమూర్తి వాల్మీకి పుట్టినరోజు వేడుకలు మరియు ఆర్ వి ఎస్ ఎస్ లోని ఉద్యమకారులకు పురస్కారాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది .కదిరి పట్టణం నందు రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంగారు క్రిష్ణమూర్తి వాల్మీకి స్వగృహం నందు ఆర్ వి ఎస్ ఎస్ ఒకటవ వార్షికోత్సవం సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కార్యక్రమాలు ఒకసారి గుర్తు చేసుకుంటూ గౌరవ ఎమ్మెల్యేలు, కలెక్టర్లకు,ఎమ్మార్వోలకు, పోస్ట్ కార్డు ద్వారా ప్రధాని మోదీ గారికి, సీఎం చంద్రబాబు గారికి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు అలాగే భవిష్యత్తులో ఆర్ వి ఎస్ ఎస్ ద్వారా ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

అలాగే రాష్ట్ర వాల్మీకి సేవ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలలో చురుగ్గా పాల్గొని ఉత్తమ నాయకత్వం వహించిన ఆర్ వి ఎస్ ఎస్ నాయకులకు పురస్కారాలు అందజేశామని తెలియజేశారు. అలాగే రాష్ట్ర అధ్యక్షుడు బంగారు క్రిష్ణమూర్తి వాల్మీకి గారి పుట్టినరోజు సందర్భంగా ఆర్ వి ఎస్ ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బర్తడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం నాయకులు ఆనంద్,శ్రావణ్, శివప్రసాద్, నరసింహులు, అంజనా దేవి,మోహన్,ప్రమీల, పరుశు రాం,సురేష్, అశోక్,నాగవేణి, జయశంకర్,రమణ, వీర నారప్ప మరియు ఆర్ వి ఎస్ ఎస్ రాష్ట్ర మరియు జిల్లా మరియు నియోజకవర్గ మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు





# ఘనంగా జనసేన నాయకుని జన్మదిన వేడుకలు.

నంద్యాల రిపోర్టర్ / మోహన్ (శుభోదయం న్యూస్ ): బొగ్గు లైన్,గాంధీ నగర్ ,ఘట్టాల నగర్ జనసేన ఇన్చార్జ్ సింహాసనం నగేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ వార్డు జనసేన కార్యకర్తలు బాణసంచా పేల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి రవి, సందీప్, సాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు జనసేన కార్యకర్తలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బొగ్గు లైన్ వాసులకు తమ ఇల్లు కూల్చేటప్పుడు వార్డు ఇంచార్జ్ సింహాసనం నగేష్ తమకు తోడుగా ఉన్నారని,వారి సమస్యను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారని తెలిపారు. వార్డులో ఉన్న జనసేన కార్యకర్తలకు ఇటీవలే సీఎం సహాయ నిధి ద్వారా చెక్కులను అందజేశారని తెలిపారు. సింహాసనం నగేష్ మాట్లాడుతూ వార్డులో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తానని, వార్డు అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలిపారు. జనసేన పార్టీ ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు.



# గజమాలతో వై వెంకట్రాంరెడ్డి నైరుతి రెడ్డిలను సత్కరించిన కార్యకర్తలు

గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జులై 2 (శుభోదయం న్యూస్): గజమాలతో మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి ఆయన కుమార్తె జిల్లా వైసిపి ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డిలను మంగళవారం సమావేశంలో కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.



# వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు గోవింద నాయక్ పుట్టినరోజు వేడుకలు



గుంతకల్లుప్రతినిధి – పల్లె రామాంజనేయులు జూలై 2 (శుభోదయం న్యూస్): వైయస్సార్ సిపి పార్టీ గుంతకల్ సీనియర్ నాయకుడు గోవింద నాయక్ పుట్టినరోజు వేడుకలు మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి కార్యాలయంలో మంగళవారంఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి వైసీపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డిలు నాయకుల అభిమానులు కేకును కట్ చేశారు.

# సుపరీపాలన తొలి అడుగు కార్యక్రమం విజయవంతం చేయండి


## -తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి శివ శేఖర్ రెడ్డి

తనకల్లు, రిపోర్టర్ – రవీంద్ర, (శుభోదయం న్యూస్): కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు బుధవారం నుంచి(02/07/2025) డోర్ టు డోర్ కార్యక్రమం మొదలుకానుంది. ఈకార్యక్రమంలో భాగంగా మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా, ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కార్యక్రమాలు అలాగే సాధించిన విజయాలు, అలాగే కూటమి ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాల గురించి తెలియచేసే ప్రక్రియే డోర్ టు డోర్ కార్య క్రమం.

ప్రతి ఒక్క బూత్, యూనిట్, క్లస్టర్, ఇన్చార్జి మరియు ఇతర కమిటీల సభ్యులు అందరూ మై టీడీపీ యాప్ ని ఇన్స్టాల్ చేసుకొని, సభ్యత్వం నెంబర్ తో రిజిస్టర్ చేసుకొని, రేపటి నుండి ప్రారంభం కానున్న , సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు నెల రోజుల పాటు పాల్గొని డోర్ టు డోర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవసిందిగా తొట్లి రెడ్డి శేఖర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ తెలిపారు.

# ఘనంగా వందేమాతరం టీం సభ్యుడు శినప్ప జన్మదిన వేడుకలు

తనకల్లు, మండల రిపోర్టర్ – రవీంద్ర (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం కోటపల్లి కి చెందిన సీనప్ప వందేమాతరం టీం సభ్యునిగా ఉంటూ, అనేక స్వచ్ఛంద సంస్థల్లో తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకుని, మంచి మనిషిగా పేరు తెచ్చుకున్న సీనప్ప పుట్టినరోజు వేడుకలను బుధవారం కోటపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎల్లవేళలా సహాయాలను చేస్తానని ఆయన అన్నారు.



## మధురపూడి విమానాశ్రయంలో సీఎం చంద్రబాబుకి ఘన స్వాగతం పలికిన, ఎమ్మెల్యే చిర్రి

ల జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్):తాళ్లపూడి మండలం, మలకపల్లి గ్రామ సభలో మరియు పింఛన్ల పంపిణీ కార్యక్రమం కోసం విచ్చేసిన, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మధురపూడి విమానాశ్రయంలో పుష్పగుచ్ఛంతో సాదర స్వాగతం పలికిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు . వీరితోపాటు ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలు మరియు జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారులు, జిల్లా యంత్రాంగం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు.



# శ్రీకాంత్ రెడ్డి ఇంటిని పరిశీలించిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా

## కేవలం కక్షసాధింపు చర్యల్లో భాగంగానే శ్రీకాంత్ రెడ్డి ఇంటిని కూల్చివేశారు: వైఎస్ అవినాష్

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్): ఎనిమిదేళ్లుగా అక్కడే నివాసం ఉంటుంటే ఇప్పుడు చెరువు భూమి అంటూ కూల్చివేయడం దారుణం.కేవలం శ్రీకాంత్ రెడ్డి వైఎస్సార్సీపీ వ్యక్తి కావడంతోనే ఇలాంటి కక్షపూరిత చర్యలకు దిగారు.బడి, గుడి వద్దే మద్యం షాపులున్నాయని చెప్తే పట్టించుకోరు కానీ..రెడ్ బుక్ రాజ్యాంగాన్ని మాత్రం అమలు చేస్తున్నారు.కూటమి రెడ్ బుక్ రాజ్యాంగం రోజు రోజుకీ తారాస్థాయికి చేరుతోంది..రానున్న రోజుల్లో ప్రజలే వారికి తగిన విధంగా బుద్ధి చెప్తారు: వైఎస్ అవినాష్ రెడ్డి వైయస్సార్ జిల్లా బద్వేల్ మండలం బయనపల్లె లో వైయస్సార్సీపి వాలంటరీ విభాగ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఇంటిని కూటమినేతలు కూల్చివేత విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా శ్రీకాంత్ రెడ్డి ఇంటి వద్దకు చేరుకుని కూల్చివేతను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం కూటమినేతను కక్షపూరిత చర్య అని ఆయన మండిపడ్డారు. సుమారు 8 సంవత్సరాల క్రితం శ్రీకాంత్ రెడ్డి ఇంటిని నిర్మించుకొని విద్యుత్ మీటరు. పన్ను కడుతుంటే కేవలం ఇప్పుడు కూటమినేతలు చెరువు తట్టులో ఇండ్లు ఉందని ఇండ్లు కూల్చివేయడం దారుణమని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తెలిపారు. కేవలం శ్రీకాంత్ రెడ్డి వైఎస్ఆర్సిపి లో మంచి పట్టు ఉందనే ఉద్దేశంతోనే ఆయన ఇంటిని కూల్చివేయడం జరిగిందని తెలిపారు. 8 సంవత్సరాల క్రితం శ్రీకాంత్ రెడ్డి ఇంటి పక్కన అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం సిసి రోడ్డు కూడా వేయడం జరిగిందని చెరువుతట్టులో ఇల్లు ఉంటే సిసి రోడ్డు ఎలా నిర్మిస్తారని ఆయన



కూటమి నేతలను హెచ్చరించారు.అలాగే మద్యం షాపుకు కూతబెట్టి దూరంలో బడి గుడి ఉన్న పలుమార్లు ప్రజలు మద్యం షాపులు తొలగించమని అధికారులను మొరపెట్టుకున్న మద్యం జోలికి మాత్రం అధికారులు పోలేదని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తెలిపారు.

# అర్హులందరికీ పింఛన్లు ఇస్తాం : యార్లగడ్డ

గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేస్తామని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. గన్నవరం మండలం జక్కులనెక్కలం గ్రామంలో మంగళవారం ఉదయం ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి వారికి పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ మొత్తాన్ని పెంచడంతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అంతకు ముందు రెండు నెలల పింఛన్ బ్యాలెన్సు కూడా కలిపి ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. గన్నవరం నియోజకవర్గంలోని బాపులపాడు మండలంలో 163, గన్నవరం మండలంలో 132, ఉంగుటూరు మండలంలో 113 మందికి స్పౌజ్ పింఛన్లు మంజూరయ్యాయని వివరించారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలోనే పింఛన్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. గత పాలకుల అనాలోచిత చర్యల ఫలితంగా అస్తవ్యస్తమైన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గాడిలో



పెడుతున్నారని ఇప్పుడిప్పుడే రాష్ట్రానికి పరిశ్రమలు రావడం ప్రారంభిందని వివరించారు. పరిశ్రమలు ఏర్పాటుతో నిరుద్యోగ సమస్యను పరిష్కరించవచ్చన్న ఆయన గన్నవరం నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు ఉపందుకున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని 15 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీ త్వరలో నెరవేరనుందని యార్లగడ్డ తెలిపారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్న యార్లగడ్డ వాటిని పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వర్ణలత, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి



మోహన్, గ్రామ టిడిపి పార్టీ ప్రెసిడెంట్ బెనర్జీ పార్టీ నాయకులు పిన్నిబోయిన వెంకటేశ్వరరావు తొలిమెల్లి సుబ్రహ్మణ్యం కాటూరి అప్పారావు వీర్ల రాంబాబు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పరుచూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం షాపుల వద్దే పర్మిట్ రూమ్‌లకు అనుమతి వ్యతిరేకించండి

**గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి**

గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : రూ.200 కోట్ల ఆదాయం లక్ష్యంగా ఎక్సైజ్ శాఖ కసరత్తు లో భాగంగా కూటమి ప్రభుత్వం మున్సిపాలిటీ పరిధిలో మద్యం షాపు పర్మిట్ రూమ్‌కు రూ.7.50 లక్షలుఇతర ప్రాంతాల్లోని షాపులకు రూ.5లక్షలు చొప్పున ఫీజు పెంచలనుకునే దానిని వ్యతిరేకించడని ప్రజలకు గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి పిలుపునిచ్చారు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పాత మద్యం విధానాన్ని తల తన్నే విధంగా షాపుల వద్దే త్రాగటానికి పర్మిట్ ఇవ్వాలని ఆలోచన చేస్తున్నారు ఇది సరిఅయినది కాదు అని ఆమే అన్నారు ఆదాయాన్ని పెంచుకునే మార్గంలో భాగంగా గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉన్న పర్మిట్ రూమ్‌ల విధానాన్ని తిరిగి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టేందుకు ఎక్సైజ్ శాఖ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం తెలుస్తుంది

సెప్టెంబర్ నుంచి మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూమ్‌ల ఏర్పాటుకు అనుమతులు తీసుకుంటున్నట్లు ప్రచారం షోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది గతంలో అన్ని దుకాణాలకు ఏడాదికి రూ.5 లక్షలు పర్మిట్ రూమ్ ఫీజుగా ఉండేది. ఇప్పుడు దానిని రెండు కేటగిరీలుగా మార్పు చేస్తున్నారుఅని మున్సిపల్ కార్పొరేషన్లలోని దుకాణాలకు రూ.7.50 లక్షలు, మిగిలిన దుకాణాలకు రూ.5 లక్షల చొప్పున ఫీజులుగా ప్రతిపాదించి నట్లు షోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.రాష్ట్రంలో 3,736 మద్యం దుకాణాలు ఉండగా, వీటికి రూ.5 లక్షల చొప్పున పర్మిట్ రూమ్‌ల ఫీజుల రూపంలో వసూలు చేస్తే రూ.186 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నాట్లుగా ప్రచారం మీడియాలో వస్తుంది కార్పొరేషన్ల పరిధిలోని దుకాణాలకు అదనంగా రూ.2.5 లక్షలు వసూలు చేయడం ద్వారా



పర్మిట్ రూమ్‌ల ద్వారా వచ్చే ఆదాయం రూ.200 కోట్లు దాటుతుందని భావిస్తున్నాట్లు కనపడుతుంది. ప్రభుత్వానికి మద్యం ద్వారానే సంపద సృష్టంచే పని పెట్టుకున్నాట్లు అర్థం అవుతుంది ఇది అమలు జరిపితే రాష్ట్రంలో అసంఘిక కార్యకలాపాలు పెరుగుతాయి మహిళలకు రక్షణ ఉండదు అటాకాయితనం, దొంగతనాలు పెరుగుతాయి పేదల కుటుంబాలు ఆర్థికంగా చాలా దిగజారుతారు అందువలన ప్రజలు, ప్రధానంగా మహిళలు స్పందించి నిరసనలు గ్రామాలలో తెలియ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాని అన్నారు.

# వృద్ధులకు 4000 పెన్షన్ పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే :

**- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**





గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జులై 2 (శుభోదయం న్యూస్): వృద్ధులకు దేశ చరిత్రలో నాలుగు వేల రూపాయల పెన్షన్ పెంచిన ఘనత కూటమి ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు మంగళవారం పట్టణం 32వ వార్డు ట్రావెల్స్ బంగ్లా సర్కిల్ నందు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ దేశ చరిత్ర లో ఏ రాష్ట్రము లో కూడా అవ్వ తాతలకు 4000 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వలేదు అని కేవలం మన నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం లో మాత్రమే సాధ్యం అని తెలిపారు.. 32వ వార్డులో పర్యటించినపుడు కొంతమంది అవ్వ తాతలు నారా చంద్రబాబు నాయుడు తమ ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి మమ్మల్ని ఆదుకుంటున్నారని అన్నారని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ఒక వైపు సంక్షేమం మరో వైపు అభివృద్ధి రెండు కళ్ళ లాగా చూసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నారని గుమ్మనూరు జయరాం తెలిపారు.. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గురజాల ఎమ్మెల్యే శ్రీ యరపతినేని శ్రీనివాసరావు



పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శీనివాసరావు (శుభోదయం నూస్): పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని 1వ వార్డు (చంద్రపాలెం) నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని, పిడుగురాళ్ల పట్టణంలోని 1వ వార్డు (చంద్రపాలెం) కు చెందిన వివిధ రకాల పింఛన్ దారులకు పింఛన్లను పంపిణీ చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాసరావు గారు, మున్సిపల్ సిబ్బంది, మరియు సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు, పిడుగురాళ్ల పట్టణంలోని వివిధ హెూదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొనటం జరిగింది.

# గ్రామీణ ప్రాంతం నుంచి ఎయిమ్స్ వరకు డా. నీలం వెంకట తేజ ఘన విజయం

పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శీనివాసరావు (శుభోదయం నూస్):
పల్నాడు జిల్లా మాచవరం మండలం మోర్జంపాడు గ్రామానికి చెందిన డా. నీలం వెంకట తేజ, అఖిల భారత స్థాయిలో నిర్వహించిన ఐ ఎన్ ఐ ఎస్ ఎస్ ప్రవేశ పరీక్షలో 56వ ర్యాంకు సాధించారు. ప్రస్తుతం ఆయనకు ఎయిమ్స్ మంగళగిరిలో డిఎమ్ కార్డియాలజీ (హృదయ వైద్యం) విభాగంలో సీటు కేటాయించబడింది.డా. తేజ 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మోర్జంపాడు పాఠశాలలో చదివారు. అనంతరం గుంటూరు మెడికల్ కాలేజ్లో ఎంబిబిఎస్ పూర్తి చేసి, ఎయిమ్స్ జోధ్‌పూర్లో ఎండీ (జనరల్ మెడిసిన్) చేశారు. ఇప్పుడు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐ ఎన్ ఐ ఎస్ ఎస్ పరీక్షలో అద్భుత విజయాన్ని సాధించడం ద్వారా దేశవ్యాప్తంగా పేరొందిన ఎయిమ్స్ మంగళగిరిలోకి




అడుగుపెట్టారు.తండ్రి శ్రీ నీలం శ్రీనివాసరావు, మోర్జంపాడులో ఆర్ ఎం పి డాక్టరుగా సేవలందిస్తున్నారు. తల్లి శ్రీమతి సుందరి గృహిణి. భార్య శ్రీమతి బాల అనిత కుమారి కూడా డాక్టర్‌గా పని చేస్తున్నారు. తేజ తన విజయం తల్లిదండ్రులకు, భార్యకు, గురువులకు మరియు తనను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ అంకితంగా ఇస్తున్నారు.ఈ విజయంతో మోర్జంపాడు గ్రామం గర్వపడుతుంది. గ్రామీణ ప్రాంతం నుండి ఏఐఐఎంఎస్ వరకు ప్రయాణం ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తోంది.

# బోయలపల్లి గ్రామంలో సర్పంచ్ వెంకట కోటయ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ

ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం మండలం చిన్న బోయలపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమాన్ని చిన్న బోయలపల్లి గ్రామంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు స్వయంగా పాల్గొని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను పంపిణి చేశారు. కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయకత్వంలో పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సచివాలయ ఉద్యోగుల ద్వారా



ఉదయం 7 గంటల నుండే పంపిణి చేశామన్నారు. వృద్ధాప్య, వితంతు పింఛన్ దారులకు ?4వేలు, విభిన్న ప్రతిభావంతులకు 6వేలు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, టీడీపీ కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ వారి పొలం పిలుస్తుంది కార్యక్రమం







దోర్నాల, మండల రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్):
ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలోని హాసనాబాద్ మరియు జమ్మిదోర్నాల గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమ%శీ% నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముందుగా గ్రామాలలో సాగు చేసిన ప్రత్తి పంట పొలాలను సందర్శించి రైతులకు సూక్ష్మ పోసకాల లోపల గురించి, సస్య రక్షణ చెర్యలు గురించి రైతులకు తెలియజేయడం జరిగింది.అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న పథకలైన కౌలు రైతు గుర్తింపు కార్డు, ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం, వ్యవసాయ యంత్రికరణ పథకం, అన్నదాత సుఖీభవ -పిఎం కిసాన్ పథకాల గురుంచి అవహగాహనా కల్పించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్, ఏఈవో చైతన్య కుమార్, విఎఎ శివ నాయక్, ఎం. రాజేంద్ర ప్రసాద్ మరియు హసనాబాద్ జమ్మి దోర్నాల రైతులు పాల్గొన్నారు.

# పంటల భీమా గోడపత్రిక ఆవిష్కరణ..

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): బ్రహ్మంగారిమఠం మండలం సోమిరెడ్డి పల్లె పంచాయతీ పరిధిలోని సోమిరెడ్డి పల్లె-1 రైతు సేవా కేంద్రంలో ఈ రోజున పోరుమామిళ్ల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మురళీధర్ రెడ్డి గారు పంటల భీమా గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగినది. ఖరీఫ్ పంట కాలంలో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన ద్వారా ఎంపికైన పంటలకు కట్టాలని తెలిపారు. పంట ధ్రువీకరణ పత్రం కొరకు రైతు సేవా కేంద్రాలను సందర్శించి రైతు సేవ కేంద్రం



అధికారుల దగ్గర నుంచి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ నాయకులు రామ్మోహన్,హర్షవర్ధన్, సాయికుమార్, ఫ్యూచర్ జర్నలి ఇన్సూరెన్స్ అధికార ప్రతినిధి తరుణ్ పాల్గొన్నారు.

# ఫ్రీ వీక్లీ ఇన్ మ్యాట్రిమోనీ మీట్ గ్రాండ్ సక్సెస్




హైదరాబాద్, శుభోదయం న్యూస్: ఫ్రీ వీక్లీ ఇన్ మ్యాట్రిమోనీ మీట్ జరిగింది, హైదరాబాదులో ఎల్ బి నగర్ కామినేని ఆసుపత్రి దగ్గరలో ఉన్న రాక్ హిల్స్ కాలనీ ఎస్ వి ఎల్ ఏ రి న కన్స్ట్రక్షన్ ఫంక్షన్ హాల్ నందు జూన్ 28, 29, రెండు రోజులు జరిగింది ఫ్రీ ఎంట్రీ రిజిస్ట్రేషన్ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ మ్యాట్రిమోనీ వారు అలాగే డైరెక్ట్ పేరెంట్స్ కూడా హాజరయ్యారు, ఆల్ క్యాస్ట్ సంబంధించిన పెళ్లి సంబంధాలు కుదిరిస్తున్న వారు వధువు వరుడు నుండి డీటెయిల్స్ బయోడేటాలు ఎంట్రీ రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగినాయి, ఇవి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు రాష్ట్రాలు వారు రావడం జరిగింది, రెండు రోజులు జరిగిన ప్రోగ్రాంలోని ,500 మంది వివాహం కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు,,200 మంది వివాహ మధ్యవర్తులు పాల్గొనడంతో చాలా మంచి ప్రోగ్రామ్ గా సక్సెస్ అయ్యింది, అలాగే ప్రోగ్రాంకి దూర ప్రాంతాల నుండి విచ్చేసిన వారికి కూడా రెండు రోజులు మధ్యాహ్నం భోజనాలు వసతి కూడా కల్పించారు ఇలాంటి ప్రోగ్రామ్స్ తిరిగి మూడు నెలలకు ఒకసారి, లేదా ఆరు నెలలకు ఒకసారి ఏర్పాటు చేయాలని ప్రోగ్రాం నడిపించిన ముఖ్య నేతలు పేర్కొన్నారు, ప్రోగ్రాం లోని ముఖ్యమైన అంశాలతో పాల్గొన్న హైదరాబాద్ డాక్టర్ ఎస్, అబ్రహం సీఈఓ. ప్రసంగిస్తూ ప్రతి పేరెంట్స్ కస్టమర్ మంచి మంచి సంబంధాలు కుదిరించే బాధ్యత మాదే మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ కూడా ప్రతి కులముకు సంబంధించిన ప్రొఫైల్స్ కూడా చక్కగా కుదిరించు కోవలసిన బాధ్యత మనదే అన్నారు, అలాగే తెలంగాణ ఆల్ క్యాస్ట్ మ్యారేజ్ బ్యూరో. షేక్ రఫీ తో పాటు మరి కొంతమంది మీడియేటర్స్ మరియు పేరెంట్స్ వచ్చారు, షేక్ రఫీక్ ప్రసంగిస్తూ బయోడేటాలు పర్ఫెక్ట్ గా మ్యాచింగ్లు చేసుకోవాలి పేరెంట్స్ కు పర్ఫెక్ట్ గా పెళ్లి సంబంధాలు కుదిరించే బాధ్యత మనకు ఎంతైనా అవసరం ఉంది, పెళ్లి సంబంధాలు కుదిరించిన తర్వాత వధువు వరుడు జీవితాంతం మ్యారేజ్ బ్యూరో గురించి గొప్పగా సంబంధం కుదిరించారు అంటూ చెప్పుకోవాలి, ఈ



కార్యక్రమంలో, భాగ్యశ్రీ,, జాన్, ప్రవీణ్, అలాగే లేడీ యాంకర్ పెళ్లి సంబంధాలు గురించి చాలా చక్కగా అనౌన్స్మెంట్ తో ప్రసంగించారు, చాలా గొప్పగా



సందేహాన్ని వివరించి ప్రోగ్రామ్స్ కి విచ్చేసిన అందరికీ ఈవెంట్ మ్యాట్రిమోనీ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి పూర్తి వివరాలు అనంతపురం జిల్లా బీరప్ప మ్యారేజ్ బ్యూరో నారాయణ స్వామి ఒక ప్రకటనలో తెలుపుతూ అందరూ కలిసి ఉంటే కలదు సుఖం, కలిసి ఉంటేనే ప్రతి సంబంధం తొందరగా కుదురుతాయి అన్నారు.

## ఘనంగా దేవలూటి శంకర్ పుట్టినరోజు వేడుకలు...





హైదరాబాద్, శుభోదయం న్యూస్: హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్, జేఏసీ జనరల్ సెక్రెటరీ శ్రీ దేవలూటి శంకర్ తన 40వ జన్మదిన వేడుకలను తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ శ్రీ తీర్మాన్ మల్లన్న అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. శంకర్ కేక్ కట్ చేసిన అనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న శంకర్ కి కేక్ తినిపించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మంచి ఆయు: ఆరోగ్యాలతో ఉండాలని వెంకటేశ్వర స్వామి కోరుకుంటున్నాను అని, మన సమాజానికి ఎంతో ఉపయోగకరమైన విద్యా, ఉద్యోగ, ఉపాధ్యాయ, వృత్తిలో ఉన్న వారిని ప్రోత్సహించాలని, తయారు చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గోపి రజక, బస్వరాజు, రాష్ట ప్రధాన కార్యదర్శి సాంబరాజు కుమార్, కల్లకుంట్ల బ్రహ్మయ్య, వెంకటేష్, నాగన్న, నర్సింహులు, రాజు, తదితర బృందం పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

## బీసీ సంఘం చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షుడిగా బండమీది వెంకటయ్య



శంకర్‌పల్లి ప్రతినిధి, (శుభోదయం న్యూస్): శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామానికి చెందిన బండమీది వెంకటయ్య బీసీ సంఘం చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు రాజ్యసభ సభ్యుడు, సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా మంగళవారం నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బండమీది వెంకటయ్య మాట్లాడుతూ సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆర్.కృష్ణయ్యను బండమీది వెంకటయ్య శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గౌండ్ర సత్యం, శ్రీనివాస్ ఉన్నారు.

## 170 మంది విద్యార్థుల చేరికల సంబరాలు

కోదాడ, జూలై 01, (శుభోదయం న్యూస్): ప్రైవేటు బడి వద్దు, సర్కారు బడి ముద్దు అంటూ పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం 170 మంది విద్యార్థులు చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు బి.సుశీల బాయ్ మాట్లాడుతూ గత సంవత్సరం విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభను కనబరిచినందుకు గాను పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మంచి విద్యను బోధించిన ఫలితమే చేరికలకు నిలవెత్తు సాక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## పారా ఒలంపియన్ అర్షద్ షేక్ ను అభినందించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల
జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడా పోటీలలో పతకాలు సాధించిన నంద్యాల వాసి పారా ఒలంపియన్ అర్షద్ షేక్ ను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అభినందించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు డిఎస్డివో ఆధ్వర్యంలో పారా ఒలంపియన్ అర్షద్ షేక్ జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నంద్యాల పట్టణానికి చెందిన అర్షద్ షేక్.. జాతీయస్థాయిలో బాడీ బిల్డింగ్, ఆర్చరీ, స్విమ్మింగ్, ట్రైతలాన్, వీల్ చైర్ ఫెన్సింగ్ తదితరాలలో పాల్గొని పథకాలు సాధించారని కలెక్టర్ కు వివరించారు. అలాగే 2020లో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఒంటి కాలితో సైకిల్ తొక్కడం జరిగింది. దాదాపు 60 సంవత్సరాల తర్వాత దేశం తరఫున అంతర్జాతీయంగా 2024లో పారిస్ లో జరిగిన పారా ఒలంపిక్స్ నందు పారాసైక్లింగ్లో పాల్గొన్నారు. ఈ ఏడాది జాతీయస్థాయిలో హైదరాబాదులో నిర్వహించిన పారాసైక్లింగ్ లో పాల్గొని గెలిచి జాతీయ ఛాంపియన్ గా పతకం సాధించారు. ఇప్పటివరకు దాదాపు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 15 మెడల్స్ సాధించారని, దేశంలో మొదటి స్థానం, ఏషియాలో రెండవ స్థానం, ప్రపంచంలో ఐదవ స్థానం ర్యాంకు లో ఉన్నట్లు పేర్కొన్నారు. అర్షద్ షేక్ జిల్లా వాసి కావడం మనందరికీ గర్వకారణమని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది క్రీడలలో రాణించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, డిఎస్డివో రాజు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే వారి సతీమణి డాక్టర్లకు ఘన సన్మానం

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– సురేష్, (శుభోదయం న్యూస్):



జూలై 1న డాక్టర్స్ డే సందర్భంగా రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ మరియు ప్రైవేట్ హాస్పిటల్ ల డాక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్లతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి సేవలను గౌరవిస్తూ ప్రతి ఒక్క డాక్టర్‌ను శాలువాతో సత్కరించి గిఫ్టులు అందించారు. వైద్య వృత్తి అనేది ఒక నిరంతర సేవా మార్గమని, మానవత్వాన్ని కాపాడే గొప్ప బాధ్యత అని ఎమ్మెల్యే తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్పొరేటర్లు డివిజన్ నాయకులు, వైద్య శాఖ ప్రతినిధులు, పలువురు ప్రముఖులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. డాక్టర్లు ఈ సన్మానాన్ని గుర్తుగా భావిస్తూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.



# బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు

### అనుమతిలేని డ్రోన్, డిజె సౌండ్స్ పై చర్యలు-రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో

### సిటీ పోలీస్ యాక్ట్ అమలు -పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



రామగుండం మండలం, రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్): సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-07-2025 నుండి 01-08-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్న పిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-07-2025 నుండి 01-08-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) %దీచీ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఏ )నుండి (ఎఫ్ ) మరియు 22 (2) (ఏ) %ం% ( బి), %ం% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నెం %×శ% ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-07-2025 ఉదయం 6:00 నుండి 01-08- 2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

శుభోదయం
బుధవారం 02 జూలై 2025

# ఆస్తిపన్నుకు సంబంధించి సమస్యల పరిష్కారం కోసం "రెవెన్యూ మేళా"

## - నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈనెల రెండో తేదీ నుండి "రెవెన్యూ మేళా"
## -రామగుండం నగరపాలక సంస్థ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కమిషనర్ జె. అరుణశ్రీ





రామగుండం మండలం, రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్): ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నియంత్రించడానికి స్టీల్ వస్తువులను అందుబాటులో ఉంచే బర్తన్ బ్యాంకులను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయడానికి స్వశక్తి మహిళలు ముదుకు రావాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి కోరారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం కృష్ణా నగర్ లోని బర్తన్ బ్యాంకును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల వాడకంతో పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి హాని కలుగుతున్నందున విందు వినోదాలలో ఉపయోగించుకోవడానికి ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా స్టీల్ వస్తువులను వాడాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసే బర్తన్ బ్యాంకులతో స్వశక్తి మహిళలకు ఉపాధి కూడా లభిస్తుందని అన్నారు. ఆ తరువాత గోదావరి ఖని బస్ స్టాండ్ వద్ద జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఇరుకైన రోడ్లు ఉండడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతంలో రోడ్డు వెడల్పు, సర్వీస్ రోడ్ల నిర్మాణ కార్యక్రమం చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం లోని మరుగుదొడ్లను పరిశీలించారు. మరుగుదొడ్లలో ఇంకా కల్పించవల్సిన సౌకర్యాల గురించి ప్రయాణికులతో ఆరా తీశారు. ఆ తరువాత గాంధీనగర్ వంక బెండు వద్ద కూరగాయలు విక్రయిస్తున్న చిరు వ్యాపారులకు వీధి వ్యాపారుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పి ఎం స్వనిధి తదితర పథకాల గురించి అవగాహన కల్పించారు. ఆ తరువాత ఓల్డ్ అశోక ప్రాంతంలో గోడలపై చిత్రీకరిస్తున్న సందేశాత్మక చిత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు కుమార స్వామి, మెప్మా టి ఎం సి మౌనిక, సిఓలు ఊర్మిళ, ప్రియ దర్శిని, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, వార్డు అధికారులు, ఆర్ పి లు స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

2. ఆస్తి పన్నుకు సంబందించి సమస్యల పరిష్కారం కొరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఈ నెల రెండవ తేదీ ఉదయం 10 గంటల నుండి "రెవెన్యూ మేళా" నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె . అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తి పన్ను హెచ్చు తగ్గులు తదితర సమస్యలు ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

3.ఆస్తి పన్ను తరహాలో నల్లా రుసుంలు కూడా ఆన్ లైన్ లో చెల్లించే సౌలభ్యం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె .అరుణ శ్రీ తెలిపారు. ఈ మేరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళ వారం వార్డు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ఆన్ లైన్ ప్రక్రియ పూర్తయిన తరువాత ఆస్తి పన్నుతో పాటు నల్లా రుసుము కూడా ఇంటర్ నెట్ ఆధారిత చేతి యంత్రాలతోనే ఏక కాలంలో వసూలు చేయాల్సి ఉంటుందని అన్నారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడానికి అనువైన ప్రాంతాల జాబితా సిద్దం చేసి సమర్పించాలని అన్నారు. వార్డు అధికారులు క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండి ప్రజల నుండి ఫిర్యాదు రాకముందే పారిశుద్ధ్య సమస్యలు గుర్తించి పరిష్కరించాలని వార్డు అధికారులకు సూచించారు. వార్డుల విభజన ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో కొత్త డివిజన్ల వారీగా వార్డు అధికారులకు భాధ్యతలు అప్పగించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖాజా జమీల్ అహ్మద్ సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాల పర్మిషన్స్, నిబంధనలు గురించి ఎంఈఓకి ఆర్టిఐ ద్వారా సమాచారం

## -నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ జిల్లా అధ్యక్షులు వద్లకొండ మహేందర్ గౌడ్

గోదావరిఖని టౌన్, రిపోర్టర్ – సురేష్, (శుభోదయం న్యూస్): గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ప్రైవేటు పాఠశాలల పర్మిషన్స్ నిబంధన లు అధిక ఫీజుల మరియు పుస్తకాలు అమ్మేట గోదావరిఖని లోని ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచి ఫీజులు వసూలు చేస్తున్నారు. అంతే కాకుండా తమ పాఠశాలలోనే పుస్తకాలు, దీనితోపాటు స్పోర్ట్స్ కు సంబంధించిన డ్రెస్ కూడా కొనాలంటూ తల్లిదండ్రులపై ఆంక్షలు విధిస్తున్నారు. ఇష్టానుసారంగా ఫీజులు వసూలు ప్రైవేట్ పాఠశాలలో తరగతి తో సంబంధం లేకుండా ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు ఇష్టం వచ్చిన రీతిగా ఫీజులు నిర్ణయించి తల్లిదండ్రుల పై భారం పెడుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక మానసికంగా కృంగి పోతున్నారు.ప్రత్యేక బుక్ స్టాల్,బుక్స్ స్కూల్ యజమాన్యమే అమ్ముతున్నారు. ఏకంగా పాఠశాలలో ప్రత్యేక బుక్ స్టాల్ కౌంటర్ ను ఏర్పాటు చేసి అధిక ధరలకు విద్యార్థులకు పుస్తకాలు అమ్ముతున్నారు. వేలకు వేలు ఫీజు వసూలు చేస్తూ విద్యార్థులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించని దుస్థితి, తాగడానికి మంచి నీళ్లు లేకపోవడమే కాకుండా, బాత్రూంలు అపరిశుభ్రత తో ఉండటం, భోజనం చేయడానికి కానీస సౌకర్యం కూడా ఉండటం లేదు, అంతే కాకుండా స్కూల్ పరిసర ప్రాంతాల్లో మురికి కాలువలు, డ్రైనేజ్ కాలువల వల్ల వర్షాకాలంలో పిల్లలు అనారోగ్య పాలు అయ్యే అవకాశాలు ఉన్నందున వారికి స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. పిల్లల సైకిల్ పార్కింగ్ షెడ్డు లేవు, విద్యార్థుల స్కూల్ బస్సు చార్జీలు పేరుతో ఫీజుతో సంబంధం లేకుండా బస్సు ఫీజు సపరేట్ అంటూ తల్లిదండ్రుల దగ్గర బస్సు ఫీజు వసూలు చేస్తున్నారు. పెట్రోల్, డీజిల్ పెరిగాయి అంటూ బస్సు ఫీజు అధికంగా వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అధిక ఫీజుల పైన, పుస్తకాల పైన, బస్సు చార్జీలు, ప్రైవేట్ పాఠశాల యజమానుల పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేస్తూ మండల విద్యాధికారికి ఆర్ టి ఐ ద్వారా సమాచారం ఇప్పించి అనుమతులు లేని స్కూళ్లను మూసివేయాలని కోరిన నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వద్లకొండ మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. వెంటనే చర్యలు తీసుకొని ఎడల పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా తెలపడం జరిగిందని అన్నారు



# కడుపునొప్పి భరించలేక మహిళా ఆత్మహత్య

రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్): రేగొండ మండల కేంద్రం దుంపిల్లపల్లి గ్రామంలో కడుపునొప్పి భరించలేక ఎలుకల మందు తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని దుంపిల్లపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన పోలుదాసరి రేణుక(49) గత కొద్ది రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతుంది. బాధ భరించలేక గత నెల 24న సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఇంట్లో ఎలుకల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు పరకాల లోని ఓ హాస్పటల్ కు తరలించారు. మరుసటి రోజు మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించారు.పరిస్థితి విషమించడంతో అక్కడి వైద్యుల సలహా మేరకు గత నెల 26న హైదరాబాద్లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.కాగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 6:36 గంటలకు మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు రాజు,భర్త ఓదెల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.



# గోదావరిఖని కళ్యాణ్ నగర్‌లో ఘనంగా వారాహి నవరాత్రులు

## -లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం సత్యవతి మంజుల ఆధ్వర్యంలో

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– సురేష్, (శుభోదయం న్యూస్): లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం పఠిస్తే ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయి. లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం పఠిస్తే ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయి అని ఆధ్యాత్మికురాల్లు ఇరుకుల సత్యవతి, తణుకు మంజుల తెలిపారు. వారాహి నవరాత్రుల్లో భాగంగా సోమవారం సాయంత్రం గోదావరిఖని కళ్యాణ్ నగర్ లో ఇందారపు సునీత శంకర్ గృహంలో ఏర్పాటు చేసిన లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం సత్యవతి మంజుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు. అమ్మవారి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం సత్యవతి మంజుల మాట్లాడారు. శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం అనేది లలితా దేవిని స్తుతిస్తూ చేసే ఒక పవిత్రమైన పారాయణ. దీనిని చేయడం వల్ల లలితా దేవి అనుగ్రహం లభిస్తుందని, కోరికలు నెరవేరుతాయని.ఈ స్తోత్రం శక్తి ఆరాధనలో శ్రీవిద్యలో చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది అని తెలిపారు.ఈ స్తోత్రం పారాయణం చేయడం ద్వారా లలితా దేవి యొక్కఅనుగ్రహం లభిస్తుందని, భక్తుల కోరికలు నెరవేరుతాయని అన్నారు.లలితా సహస్రనామం



శక్తి ఆరాధనలో ఒక ముఖ్యమైన భాగం. ఇది దేవిని వివిధ రూపాలలో స్తుతించి, ఆమె శక్తిని ఆరాధించడానికి ఉపయోగపడుతుంది.శ్రీవిద్యలో ప్రాముఖ్యత శ్రీవిద్యలో లలితా సహస్రనామ స్తోత్రం చాలా ముఖ్యమైనది. ఇది శ్రీచక్రానికి సంబంధించిన మంత్రాలలో ఒకటిగా పరిగణించబడుతుంది, మానసిక ప్రశాంతత.ఈ స్తోత్రాన్ని పారాయణం చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని,ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. పారాయణంలో పాల్గొన్న మహిళలకు వాయినం ఇవ్వడం జరిగింది. కాగా సునిత శంకర్ మాట్లాడారు. అమ్మవారి కటాక్షంతో ప్రతి కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకడం జరిగిందని తెలిపారు

# ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు..

**వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనది : డాక్టర్ లక్ష్మీ ప్రసన్న..**



అనంతగిరి, జూలై 1, శుభోదయం న్యూస్: డాక్టర్స్ డే సందర్భంగా భారత రత్న డాక్టర్ బి సి రాయ్ గారిని స్మరిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మి ప్రసన్న మరియు ఇతర వైద్యులు నివాళులు అర్పించారు. అనంతరం కేకు కోసి పంచారు.వారు మాట్లాడుతూ వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనదని, వైద్యులు గా ఉండడం అత్యంత అదృష్టం గా భావిస్తున్నట్లు, సేవ చేసే అవకాశం వచ్చినట్లు తెలిపారు.అనంతరం వైద్య వృత్తిని గురించి పలువురు మాట్లాడారు. ఆ తర్వాత ఉత్తమ సేవలు అందించిన వైద్యులకు సిబ్బంది శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగా, శైలజ, మహేష్, కృష్ణ మూర్తి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదలను వంచించింది

## 18 గంటలు ప్రజల కోసమే పనిచేస్తున్నా -పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై -01: సుల్తానాబాద్ మండలం నరసయ్య పల్లి గ్రామంలో, శివారు గ్రామం గాంధీనగర్ లో మంగళవారం ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోశారు. 33 లక్షల రూపాయల నిధులతో పలు సిసి రోడ్లకు, మహిళ భవనం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అలాగే, నరసయ్య పల్లి గ్రామపంచాయతీ వద్ద జరిగిన సభలో నరసయ్య పల్లి, శివారు గ్రామం గాంధీనగర్, బొంతకుంటపల్లి, దుబ్బపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ప్రొసీడింగ్స్ ను అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బషీర్, ఎంపీడీఓ దివ్య దర్శన్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ప్రభుత్వ అధికారులు. మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, దానాయక్ దామోదర్ రావు, సాయిరి మహేందర్, మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, కల్లేపల్లి జానీ, జూపెల్లి తిరుమల్ రావు, పన్నాల రాములు,వేగోళం అబ్బాయి గౌడ్, సందీప్ రావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఫరూక్

నంద్యాల

నంద్యాల టౌన్ 36 వ వార్డులో లబ్ధిదారుకు స్వయంగా పింఛన్ అందజేసిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్.ఈ సందర్భంగా 36 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి ప్రసాద్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో .. రామకృష్ణ స్కూల్ వీధిలోని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ అందజేసిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు గారికే దక్కిందని అన్నారు ... అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారని అన్నారు గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ... ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారన్నారు ... టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చెప్పిన మాట ప్రకారం



3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 1 జులై 2025 వ తేదీన నంద్యాల రామకృష్ణ స్కూల్ వీధిలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా



సంతోషంగా ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ అధికారులకు , టిడిపి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న , అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాసు , టిడిపి నాయకులు ఉదయ్ కుమార్ , శేఖర్ రెడ్డి నగరడం , సుధీర్ , చంటి , పుల్లయ్య , సురేష్ , బాబు , దాసు , రూబిన్ , సచివాలయం అడ్మిన్ శర్మ మరియు టిడిపి మహిళా నాయకురాలు దుండగుల వెంకటలక్ష్మి , మేరీ , కళ్యాణి , మాధవి సచివాలయం సిబ్బంది టిడిపి నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జిఎంఆర్ ఉదారత..

**కొడకంచి అంగన్వాడి కేంద్రానికి లక్ష రూపాయలు..**

**జిన్నారం ఎస్టి గురుకుల పాఠశాల మౌలిక వసతులకు 87 వేల రూపాయలు..**

**కొర్లకుంట చిత్తారమ్మ ఆలయ నిర్మాణానికి 2 లక్షల రూపాయల విరాళం..**

**త్వరలోనే 28 లక్షల రూపాయల సొంత నిధులతో చిత్తారమ్మ ఆలయ పనులు పూర్తి**



జిన్నారం, (శుభోదయం న్యూస్): పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. జిన్నారం మండలం కొర్లకుంట గ్రామంలో నిర్మిస్తున్న చిత్తారమ్మ దేవాలయానికి గతంలో 26 లక్షల రూపాయల సొంత నిధులు అందించగా.. మిగిలిన పనుల కోసం మంగళవారం మరో రెండు లక్షల రూపాయలు అందించారు. అదే విధంగా.. జిన్నారంలో నిర్మిస్తున్న శివాజీ స్టేడియం బోర్డ్ ఏర్పాటు కోసం 37 వేల రూపాయలు, జిన్నారం పరిధిలోని ఎస్టీ గురుకుల పాఠశాలలో మంచి నీటి పైపులైన్లు, ఎర్తింగ్ పనుల కోసం 90 వేల రూపాయలను అందించారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరులోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచులు జనార్ధన్, శివరాజ్, ఆంజనేయుల సమక్షంలో సంబంధిత ప్రతినిధులకు డబ్బులను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులచే దేవాలయాలు, మసీదులు, చర్చిలు నిర్మిస్తూ పరమత సహనాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. కొడకంచి గ్రామంలో నిర్మిస్తున్న అంగన్వాడి సెంటర్ భవన నిర్మాణ పనులను ప్రతిఘటన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోయే ఆగస్టు నెలలో వీటిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ జిల్లా వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచులు శివరాజ్, జనార్ధన్, ఆంజనేయులు,సీనియర్ నాయకులు అంతిరెడ్డి, బండి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి





## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల

పీఎం సూర్య ఘర్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 70వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని.. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముక్త్ బిజిలి యోజన పథకం కింద సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు వందమంది దరఖాస్తుదారులకు స్టేట్ బ్యాంకు వారు మంజూరు ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా మంగళవారం సాయంత్రం లబ్ధిదారులతో కలిసి ఎస్బిఐ అధికారులు స్థానిక కలెక్టరేట్లోని ఛాంబర్ లో కలెక్టర్ రాజకుమారి గణియాను కలిశారు. ఇందుకు సంబంధించిన బ్యాంకు మంజూరు ఉత్తర్వులను లబ్ధిదారులకు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ క్రమంలో కలెక్టర్ ఆదేశాల మేరకు.. నంద్యాల మండలం పాండురంగాపురం, డోన్ మండలం గోసానిపల్లి రెండు గ్రామాలను సౌర విద్యుత్ గ్రామాలుగా చేయడానికి ఎస్బిఐ వారు రుణాలను మంజూరు చేసిన విషయాన్ని కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులను, లబ్ధిదారులను కలెక్టర్ అభినందించారు. ఈ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా బ్యాంకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఆర్ఎం వెంకట సూర్య ప్రకాష్, బ్రాంచ్ మేనేజర్ శేషు, ఎల్డిఎం రవీంద్ర కుమార్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు వారికి శుభాకాంక్షలు తెలిపిన నంద్యాల బిజెపి యువ నాయకుడు

నంద్యాల

బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా శ్రీ పీవీఎన్ మాధవ్ గారు ఎన్నికైన సందర్భంగా, నంద్యాల బీజేపీ యువ నాయకుడు రామకృష్ణారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాధవ్ గారి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజాసంక్షేమం మరియు రాష్ట్రాభివృద్ధి కోసం వారు చేపట్టనున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.బీజేపీ అధిష్ఠానం, మాటలు చెప్పే వారికన్నా, మౌనంగా తమ పనిని తాము నిర్విరామంగా కొనసాగిస్తూ ప్రజాసంక్షేమం కోసం పోరాడే వారిని గుర్తించి నాయకులుగా తీర్చిదిద్దుతుందని, మాధవ్ గారే ఇందుకు సరైన ఉదాహరణ అని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.రానున్న రోజుల్లో కార్యకర్తలకు సరైన ప్రాధాన్యం, గుర్తింపు ఇస్తూ, కూటమిలో భాగస్వామ్య పార్టీలతో సమన్వయ పరచుకుంటూ, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా మాధవ్ గారు పార్టీని ముందుకు నడిపిస్తారన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# పండుగ వాతావరణంలో జరపాలి : ఎమ్మార్పీఎస్

**ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ,కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి : బాణాల అబ్రహంమాదిగ**

అనంతగిరి, జులై 1 (శుభోదయం న్యూస్):

జులై ఏడో తారీఖున ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు , గ్రామ , గ్రామాన పండుగ వాతావరణంలో జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బాణాల అబ్రహం మాదిగ పిలుపునిచ్చారు. ఆయన మంగళవారం అనంతగిరి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ , ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ ఆదేశాల మేరకు, మాదిగ జాతి ఆకాంక్ష అయిన ఏబిసి వర్గీకరణ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం చట్టం చేసి వర్గీకరణ అమలు చేయుటకు కమిటీ చైర్మన్గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వర్గీకరణ కమిటీ సభ్యులకు, శాసనసభ్యులకు మరియు స్థానిక శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు . కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదిగలు రుణపడి ఉంటారని, మాదిగలు ఆర్థికంగా వెనకబాటుకు గురయ్యారని , ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులు మరియు సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో అనంతగిరి మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్ మాదిగ, ఎన్ ఎల్లయ్య మాదిగ మాదస్ రాంబాబు మాదిగ, నకరికంటి రాంబాబు మాదిగ, కొత్తపల్లి ప్రభాకర్ మాదిగ, కొత్తపల్లి దావీదు మాదిగ, కొండ్రు రాంబాబు, మారేపల్లి చార్లీసు, కొండ్రు జానీ తదితరులు పాల్గొన్నారు



# మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగుచేయాలి - జిల్లా ఉద్యాన అధికారి నాగయ్య

అనంతగిరి, జులై 1, (శుభోదయం న్యూస్):ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. మంగళవారం అనంతగిరి మండలం త్రిపురవరం రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగు పైన నిర్వహించిన రైతు అవగాహనా సదస్సు లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు..ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగో వ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వబడును. గరిష్టంగా ఒక రైతుకు 12:50 ఎకరాల వరకు డ్రిప్పు రాయితీ వర్తిస్తుందనీ

నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనీ మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.. ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్న



ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయలని కోరారు.. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ ఉద్యాన అధికారిని పి అనిత,సాంకేతిక ఉద్యాన అధికారి ఎం మహేష్, పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ జె హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్, ఏ ఈ ఓ అన్వేష్,,క్షేత్ర సహాయకులు మటంపల్లి నరేష్, లక్ష్మణ్, తోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# విద్యా జ్యోతి పథకం ఎక్కడ

**బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి అప్పని హరీష్ వర్మ**

హుజురాబాద్, నియోజకవర్గం ప్రతినిధి - దిడ్డి మధు (శుభోదయం న్యూస్) జులై-1 : ఈ రాష్ట్రంలో అధికారం రావడం కోసం 420 హామీలు 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్న విద్యార్థులకు ఉన్నత చదువును అందించడంలో మా ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని విద్యాజ్యోతి పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఉన్నత చదువు అందించాలని పదవ తరగతి పాసైన విద్యార్థులకు 10 వేల రూపాయలు, ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు 15 వేల రూపాయలు, గ్రాడ్యుయేట్ పూర్తయిన విద్యార్థులకు 25 వేల రూపాయలు, పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తయిన విద్యార్థులకు లక్ష రూపాయలు ఇస్తానని చెప్పి 19 నెలలు గడుస్తున్న విద్యాజ్యోతి పథకం ఎక్కడ? ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి విద్యా శాఖకు చదువుకున్న జ్ఞానవంతులైన వ్యక్తులను విద్యాశాఖ మంత్రిగా నియమించాలని ఓటుకు నోటుకు కేసులో జైలుకు పోయిన దొంగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాకుండా వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించి విద్యా జ్యోతి పథకాన్ని అమలు చేయాలని విద్యను నిర్వీర్యం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వ చర్యలు ఉన్నాయని వెంటనే ఫీజ్ రియంబర్స్మెంట్ని విడుదల చేసి విద్య హక్కు చట్టాన్ని ప్రతిష్టంగా అమలు




చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.

# సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి - ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల, (శుభోదయం న్యూస్) : సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు"సమీక్ష సమావేశం " నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఇంటింటికీ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో బూత్ ఇన్ ఛార్జిలదే కీలక పాత్ర అని అన్నారు.బాపట్ల నియోజకవర్గంలలో 202 బూత్ ల పరిధిలో విస్తృతంగా కార్యక్రమం జరగాలన్నారు. రోజుకు ఒక్కొక్క బూత్ ఇన్ ఛార్జ్ 50 ఇళ్లకు వెళ్లాలి ప్రతి ఇంటి వద్ద 2 నుంచి 3నిమిషాల సమయం కేటాయించాలని అన్నారు.ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ ను యాప్ లో అప్ లోడ్ చేయాలి. పార్టీ ప్రతి ఒక్క అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోంది. పాత-కొత్త వారిని కలుపుకుని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. ఏడాదిలో ఏం చేశాం.. ఏం చేయబోతున్నామనేది ప్రజలకు వివరించాలని అన్నారు. ఇందులో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు కూడా పరిష్కారం కావాలిని అన్నారు. గత ఐదేళ్ల జరిగిన విధ్వంసం గురించి కూడాసుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి - ఎమ్మెల్యే వేగేశన "సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు "సమీక్ష సమావేశం " నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ :ఇంటింటికీ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో బూత్ ఇన్ ఛార్జిలదే కీలక పాత్ర అని అన్నారు.బాపట్ల నియోజకవర్గంలలో 202 బూత్ ల పరిధిలో విస్తృతంగా కార్యక్రమం జరగాలన్నారు. రోజుకు ఒక్కొక్క బూత్ ఇన్ ఛార్జ్ 50 ఇళ్లకు వెళ్లాలి ప్రతి ఇంటి వద్ద 2 నుంచి 3నిమిషాల సమయం కేటాయించాలని అన్నారు.ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ ను యాప్ లో అప్ లోడ్ చేయాలి. పార్టీ ప్రతి ఒక్క అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోంది. పాత-కొత్త వారిని కలుపుకుని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. ఏడాదిలో ఏం చేశాం.. ఏం చేయబోతున్నామనేది ప్రజలకు వివరించాలని అన్నారు. ఇందులో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు కూడా పరిష్కారం కావాలిని అన్నారు. గత ఐదేళ్ల జరిగిన విధ్వంసం గురించి కూడా ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు



బొంతు శివ సాంబి రెడ్డి,బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి,బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిట్ నెస్ విషయంలో పాత విధానమే కొనసాగించాలి..

**రాజానగరం ఎటిఎస్ కేంద్రం వద్ద నిరసన**

ఏపీ స్టేట్ బ్యూరో, (శుభోదయం న్యూస్) :రవాణా వాహనాల ఫిట్‌నెస్‌ను (బ్రేక్) రవాణా శాఖ అధికారుల నుండి ప్రైవేట్ సంస్థలకి కూటమి ప్రభుత్వం అప్పగించడాన్ని నిరసిస్తూ చేపట్టిన ఛలో రాజానగరం విజయవంతమైందని జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్లు వాసంశెట్టి గంగాధరరావు, బాక్స్ ప్రసాద్ వెల్లడిరచారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం స్పందించి దీనిపై సరైన నిర్ణయం తీసుకుని ఎటిఎస్ సెంటర్ల విషయంలో రవాణా వాహనాల విషయంలో సానుకూలంగా స్పందించాలని కోరారు. చలో రాజానగరం సందర్భంగా స్థానిక కంబాల చెరువు హైటెక్ బస్టాండ్ వద్ద నుంచి లారీలు, ఆటోలు, మినీ వ్యాన్లు, గూడ్స్ వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్ ప్రారంభించారు. ఆయన కార్మికులతో కలిసి రాజానగరం ఎటిఎస్ సెంటర్ వద్దకు చేరుకుని వారి నిరసనలో భాగస్వాములయ్యారు. జేఏసీ ఆందోళనకు డిసిసి అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు తదితరులు మద్దతుగా నిలిచారు. మార్గాని మాట్లాడుతూ ఆటోలు, మినీవ్యాన్లు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న రవాణా వాహానాల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంత కర్కశంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఫిట్‌నెస్‌కు ఎటిఎస్ సెంటర్లను ఏర్పాటు చేయనప్పటికీ ఆంధ్రప్రదేశ్ అత్యుత్సాహం ప్రదర్శించడం దారుణమన్నారు. వెంటనే ఈ విధానాన్ని ఉప సంహరించాలని, పాత పద్ధతిలోనే ఎంవిఐల ద్వారా వాహనాల ఫిట్‌నెస్ తనిఖీ చేయించుకునే పద్ధతిని తీసుకుని రావాలని డిమాండ్ చేసారు. టీకే మాట్లాడుతూ రవాణా కార్మికులు ఇప్పటికే చాలా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. రాజానగరం ఎటిఎస్ సెంటర్ వద్ద జరిగిన ధర్నాలో వాహనాల యజమానులు, కార్మిక సంఘాల నాయకులు పెద్దఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. వాసంశెట్టి మాట్లాడుతూ ఇప్పటికే ఎటిఎస్ సెంటర్లకు వ్యతిరేకంగా అఖిల పక్ష పార్టీల మద్ధతు కూడగట్టామని, త్వరలోనే జేఏసీ సమావేశంలో చర్చించి తదుపరి కార్యాచరణ చేస్తామని తెలిపారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ రవాణా కార్మికులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని స్పష్టం చేసారు. బాక్స్ ప్రసాద్ మాట్లాడుతూ రవాణా కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పక్కనే ఉన్న కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ దీనిపై దృష్టి సారించాలని కోరారు. గత ప్రభుత్వం వాహన మిత్ర పథకం ద్వారా 10 వేల రూపాయలు ప్రతీ ఏటా ఇచ్చేదని దాని వల్ల రవాణా



కార్మికులకు బ్రేక్ ఇతర ఇబ్బందులు పరిష్కరించుకునేందుకు వీలు కలిగేదన్నారు. ఈ ప్రభుత్వం ద్వారా రవాణా కార్మికులను ఆర్థికంగా ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. జేఏసీ నేతృత్వంలో రాష్ట్రంలో, కేంద్రంలో కూడా అందర్నీ కూడగట్టుకుని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు పోలుపల్లి నాగేశ్వరరావు, సప్పా ఆదినారాయణ, కాకినాడ కృష్ణ, జి.నరసింహారావు, లారీ యూనియన్ నాయకులు గోపాల్, రావు, తదితరులు పాల్గొన్నారు.




# పోలవరం ఎమ్మెల్యే చేతుల మీదుగా పెంఛన్ల పంపిణీ

**సకాలంలో వృద్ధులకు పెంఛన్లు అందిస్తున్నాం, ఎమ్మెల్యే**



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీదుగా జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు నెలవారీ పెన్షన్లు పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ప్రతి నెలా మొదటి తేదీన పెన్షన్లు అందజేస్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా సూపర్ సిక్స్ పథకాల అమలుకు కృషి చేస్తోందని తెలిపారు. ఫించన్ మొత్తం లబ్ధిదారులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇది పేదల ముఖాలలో చిరునవ్వు తీసుకొచ్చే ప్రయత్నమని పేర్కొన్నారు. వితంతువులు, వృద్ధులు దివ్యాంగులు తమ జీవితంలో ఆర్థిక భరోసా కలిగించేందుకు కూటమి ప్రభుత్వం చేసే ఈ సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. పేదల పట్ల కూటమి ప్రభుత్వం నిరంతరం అండగా ఉండేందుకు కట్టుబడి ఉంటుందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

# లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన డోన్ ఎమ్మెల్యే

డోన్ న్యూస్ ప్రతినిధి



డోన్ పట్టణంలోని 1వ వార్డు కెవిఎస్ కాలనీ నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పింఛన్ల లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేసి,ప్రజలతో మమేకమయ్యారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం వల్ల వృద్ధులు,వికలాంగులు,నిరుపేదలు ఆర్థికంగా కొంత ఊరట పొందుతున్నారని తెలిపారు.ప్రతి పింఛన్ మీ భరోసా,ప్రతి రూపాయి మీ అండ,అని ఎమ్మెల్యే ఉద్ఘాటించారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరవేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని,ప్రజల సమస్యలు తీర్చడంలో ఎప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు,గ్రామప్రజలు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గెస్ట్ లెక్చరర్స్ పోస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం.

**జి టి ఆర్ ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఇంద్రావతి.**

శిరివెళ్ళ.




మండల పరిధిలోని య ర్రగుంట్ల గ్రామంలోని గంగుల తిమ్మారెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోటనీ మరియు పొలిటికల్ సైన్స్ పోస్టులకు గెస్ట్ లెక్చరర్ గా నిధులు నిర్వహించేందుకు5 దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి .ఇంద్రావతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పీజీ బోటనీ మరియు పొలిటికల్ సైన్స్ నందు 55% మార్కులు కలిగి న అభ్యర్థు లందరూ దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. అలాగే నెట్, సెట్, పీహెచ్డీ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.దరఖాస్తులు జూలై నెల 8వ తేదీన డెమో ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు.ఇంటర్వ్యూ హాజరు అయ్యే వారు వారి యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకొని రావాల ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి .ఇంద్రావతి తెలిపారు.

# ఎస్సీ కాలనీ ప్రజలకు నీటి సమస్యను పరిష్కరించిన గ్రామ సర్పంచ్ పెద్ది రమణయ్య

శిరివెళ్ళ.

మండల పరిధిలో మహాదేవపురం గ్రామంలో ఎస్సీ కాలనీ లో నీటి సమస్యను పరిష్కరించడం జరిగింది అని గ్రామ సర్పంచ్ పెద్ది రమణయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎస్సీ కాలనీలో నీటి సమస్య ఏర్పడింది అని ఎస్సీ కాలనీ ప్రజలు తమకు తెలియ జేయడంతో వెంటనే స్పందించి బోర్ల మరమ్మతులు చేయించ డం జరిగిందన్నారు. బోర్ల లో ఉన్న మోటార్ పైకి తీసి తనిఖీ చేసి మరమ్మతులకు గురి కావడంతో పాత మోటర్ ను తొలగించి నూతన మెటార్ ను బిగించి నూతన పైపులను వేయడం జరిగిందని అన్నారు.ఎస్సీ కాలనీ ప్రజలకు నీటిని అందించి నీటి సమస్యను పరిష్కరించడం జరిగింది అని గ్రామ సర్పంచ్ పెద్దిరమణయ్య అన్నారు. నీటి సమస్యను తొలగించినందుకు ఎస్సీ కాలనీ ప్రజల గ్రామ సర్పంచ్ పెద్ది రమణయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.